

మెట్రోభవన్‌లో జెండా వందనం చేస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

# స్వాతంత్ర్య సంబురం

## త్వరలో మెట్రో రెండో దశ డీపీఆర్: ఎన్వీఎస్ రెడ్డి

రసూల్‌పురాలోని మెట్రోభవన్‌లో హైదరాబాద్ మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో మెట్రో రెండో దశ విస్తరణ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను త్వరలో ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రోరైల్ సీనియర్ అధికారులు ఆనంద్‌మోహన్, విష్ణువర్ధన్‌రెడ్డి, బీఎన్ రాజేశ్వర్, బాలకృష్ణ పాల్గొన్నారు.